POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 2

సంచిక 14

వార్షిక చందా 300/-రూ॥

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian TELUGU

www.akhbarbadrqadian.in

06 ఏప్రిల్ 2017, 08 రజబ్ 1438 హి.ఖ, 16 షహాదత్ 1396, హి.శ,

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్ హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**మేము ఆరంభము నుండి చివరివరకు పవిత్ర ఖుర్ఆన్‌ను క్షుణ్ణంగా పరిశీలించినాము. మరియు చాలా శ్రద్ధతో చదివినాము, పదే పదే అన్వేషించినాము, దాని అర్ధాలను అతి సూక్ష్మంగా పరిశీలించినాము, చివరికి మాకు తెలిసినది ఏమనగా పవిత్ర ఖుర్ఆన్‌లో ఎన్ని లక్షణాలు, సుగుణాలు గలవో ఆ సుగుణాలకు, లక్షణాలకు మూలాధారం అల్లాహ్ అనే పదమే నని తెలిసినది.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

చివరికి మేము అబ్దుల్ హకీం ఖాన్‌ను మార్గ భ్రష్టున్ని చేసిన అంశం, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించ వలసిన అవసరం లేదనే ఆలోచనలు అతనికి కలుగుటకు గల కారణంను కూడ బహిర్గతము చేసెదము, అదేమిటనగా కేవలం తన అవివేకం, అవగాహన లోపం, మూర్ఖత్వం వలన పవిత్ర ఖుర్ఆన్‌లో గల ఈ సూక్తిని తప్పుగా అర్ధం చేసుకోవడము.

అనగా: ఇస్లాంను స్వీకరించిన వారు, మరియు యూదులు, క్రైస్తవులు, నక్షత్రాలను ఆరాధించు వారు , వీరిలో ఎవరైనను అల్లాహ్ తాలాను , ప్రళయ కాలంను విశ్వసించి, సత్కార్యములు చేసినచో అల్లాహ్ తాలా వారిని వృధా చేయడు. ఇట్టి వారి ప్రతిఫలం వారి పోషకుని వద్ద గలదు. వారికి ఎలాంటి భయము, భీతి ఉండదు.

ఈ సూక్తిని తన అవగాహన లోపం వలన సరిగా అర్ధం చేసుకోలేక పోవడం వలనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించకున్నను ఏమియు కాదనే ఆలోచన అతనికి తట్టినది. చాలా విచారకరమైన విషయం ఏమిటంటే , వీరు తమ మోహస్థితికి బానిసలై, పవిత్ర ఖుర్ఆన్ యొక్క అద్భుతాలను, నిర్వనాలను వ్యతిరేకిస్తున్నారు. అంతేగాకా ఇస్లాంను వీడుటకు ఇలా అనుమానితమైన విషయాలను అసరాగా చేసుకొంటున్నారు. ఈ సూక్తి ద్వారా వారు ఎలాంటి లాభమును పొందలేరనే విషయంను వారు గుర్తుంచుకోవలెను. ఎందుకనగా అల్లాహ్ తాలాను విశ్వసించడం, ప్రళయ కాలంను విశ్వసించడం అనే విషయాలలోనే పవిత్ర ఖుర్ఆన్‌ను, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించవలెనన్న వాస్తవము దాగి యున్నది. అలా ఎందుకు భావించుకోవలెననగా అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ అనే నామమును ఈ విధముగా విశదీకరించెను. అల్లాహ్ అనగా సకల లోకాల సంరక్షకుడు, అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి, అతడే భూమ్యాకాశములను కేవలం ఆరు రోజులలో పుట్టించెను, మరల ఆధమును పుట్టించెను, అవతార పురుషుల పరంపరను కొనసాగించెను. దైవ గ్రంధములను అవతరింపజేసెను, చివరికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ను ప్రవక్తలందరికి నాయకుడిగా, ఉత్తమ అవతార పురుషునిగా ప్రపంచమునకు పంపెను. మరియు పవిత్ర ఖుర్ఆన్ ప్రకారంగా ప్రళయ కాలం అనగా మృతులను సజీవులగా చేయును. వారిలో ఒక వర్గమును స్వర్గమునకు, మరో వర్గమును నరకంనకు పంపును. స్వర్గం అనగా శారీరక, ఆధ్యాత్మిక అనుగ్రహముల ప్రాంతము, నరకం అనగా శరీరక, ఆధ్యాత్మిక శిక్షల నిలయం. మరల ఈ దైవ గ్రంధమును విశ్వసించు వారే పరలోకమును విశ్వసించెదరని అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో తెలిపెను,

కావున ఎప్పుడైతే అల్లాహ్ తాలా అల్లాహ్, పరలోకం యొక్క అర్ధంలను స్వయంగా ఇస్లాంనకు అనుగుణంగా విశదీకరించినప్పుడు, ఎవరైతే అల్లాహ్‌ను విశ్వసించెదరో, పరలోకమును విశ్వసించెదరో అట్టి వారికి కూడ పవిత్ర ఖుర్ఆన్‌ను, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించుట కూడ తప్పని సరియే అగును. వీటి అర్ధాలను మార్చే శక్తి మరేవరికి ఉండదు. అంతేగాకుండా పవిత్ర ఖుర్ఆన్ విశీదికరంచిన అర్ధంనకు భిన్నమైన భావం వచ్చు అర్ధములను కనుగోను హక్కు మనకు ఏ మాత్రం లేదు. మేము ఆరంభము నుండి చివరివరకు పవిత్ర ఖుర్ఆన్‌ను క్షుణ్ణంగా పరిశీలించినాము. మరియు చాలా శ్రద్ధతో చదివినాము, పదే పదే అన్వేషించినాము, దాని అర్ధాలను అతి సూక్ష్మంగా పరిశీలించినాము, చివరికి మాకు తెలిసినది ఏమనగా పవిత్ర ఖుర్ఆన్‌లో ఎన్ని లక్షణాలు, సుగుణాలు గలవో ఆ సుగుణాలకు, లక్షణాలకు మూలాధారం అల్లాహ్ అనే పదమే నని తెలిసినది. ఉదా॥ అల్ హంద్ లిల్లాహి రబ్బిల్ ఆలమీన్, అర్రహ్మా నిర్రహీం. ఈ విధముగా అనేకములు గలవు. మరియు అనేక సూక్తులలో అల్లాహ్ అనగా పవిత్ర ఖుర్ఆన్‌ను అవతరించిన వాడు, ముహమ్మద్ ప్రవక్తను పంపిన వాడు అని పేర్కొనడం జరిగినది. అందుకే తెలుపునది ఏమనగా పవిత్ర ఖుర్ఆన్ భావం ప్రకారం హజ్రత్ ముహమ్మద్ ప్రవక్తను పంపినవాడే అల్లాహ్ అని పేర్కొనప్పుడు ఏవరైతే అల్లాహ్ ను విశ్వసించెదరో వారి విశ్వాసం అతడు పంపిన ముహమ్మద్ ప్రవక్తను తప్పకుండా విశ్వసించినప్పుడే పటిష్టమగునని నిర్ధాణమైనది. అల్లాహ్ తాలా ఈ సూక్తిలో " ఏవరైతే రహ్మాన్ విశ్వసించెదరో, ఏవరైతే రహీంను విశ్వసించెదరో, ఏవరైతే రహీంను విశ్వసించెదరో అని పేర్కొనకుండా ఏవరైతే అల్లాహ్ ను విశ్వసించెదరో అని పేర్కొనడం జరిగినది, అందుకే అల్లాహ్ అనగా పరిపూర్ణ గుణములన్నింటిని తనలో ఏకం చేసుకున్నవాడు అని అర్ధం. అందులో గల అత్యంత ఉన్నతమైన అతని ఒక లక్షణం పవిత్ర ఖుర్ఆన్‌ను అవతరింపజేసినవాడు. ఇలాంటి పరిస్థితులలో ఏవరైతే హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను, పవిత్ర ఖుర్ఆన్ విశ్వసించెదరో వారినే అల్లాహ్‌ను విశ్వసించిన వారిగా గుర్తించెదము. ఒకవేళ ఏవరైన ఇన్శల్లజీన ఆమను యొక్క అర్ధం ఏమిటని ప్రశ్నించినచో వారు తెలుసుకోవలసినది ఏమనగా ఏవరైతే కేవలం అల్లాహ్ తాలాను విశ్వసించెదరో వారి విశ్వాసం అల్లాహ్ తాలా యొక్క ప్రవక్తలను విశ్వసించనంత వరకు లేదా వారి విశ్వాసంను పటిష్టం చేసుకోనంత వరకు నమ్మకమైనది కాదని వారు తెలుసుకోవలెను. అంతేగాకా పవిత్ర ఖుర్ఆన్ లో భిన్నమైన బోధనలు లేవని కూడ వారు తెలుసుకోవలెను. కావున కేవలం దైవ ఏకత్వంనే విశ్వసించడంతో సరిపోదని, అతని ప్రవక్తలను కూడ విశ్వసించవలెనని అల్లాహ్ తాలా పదే పదే అనేక సూక్తులలో తెలియజేసినప్పుడు , అతని ప్రవక్తలను విశ్వసించకుండా అందుకు భిన్నమైన ఒకే ఒక సూక్తిని అది కూడ సరిగా అర్ధ ంచేసుకోకుండా కేవలం దైవ ఏకత్వంను విశ్వసించినచో విముక్తి లభించునని చూపడం ఎలా భావ్యమగును. అది కూడ పవిత్ర ఖుర్ఆన్ మరియు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను విశ్వసించకుండా. అపై ఆ సూక్తిలో దైవారాధనను గూర్చి ఏమియు లేదని వాధించడం. ఒకవేళ దైవారాధనయే లక్ష్యమైనచో ఏవరైతే దైవారాధనను విశ్వసించెదరో అని పేర్కొనాలి కాని ఏవరైతే అల్లాహ్ ను విశ్వసించెదరో అని మాత్రమే ఉన్నదని వాధించడం ఎంత వరకు సమంజస మగును. అందుకే ముందుగా ఆమన బిల్లాహి అనే పదానికి సరైన అర్ధంను మనము పవిత్ర ఖుర్ఆన్‌లో ఏవిధముగా ఉపయోగించబడినదో క్షుణ్ణంగా పరిశీలించినచో తెలుస్తుంది. మనలో నిజాయితి ఎలా ఉండవలెననగా ఎప్పుడైతే పవిత్ర ఖుర్ఆన్ అల్లాహ్ యొక్క అర్ధం పవిత్ర ఖుర్ఆన్‌ను అవతరించిన వాడు, ముహమ్మద్ ప్రవక్తను పంపినవాడని తెల్పినప్పుడు ఆ అర్ధంను మనము స్వీకరించవలెను. అంతేగాని మన సొంత నిర్ణయాలతో అర్ధాలను తీసుకోన కూడదు.

( హఖీఖతుల్ వహి, రుహాని ఖజాయిన్, సంపుటి 22, పుట 144-147)

★★★★★

## సంపాదకీయం:-

**ప్రపంచంలో అల్లాహ్‌ను చేరుటకు, యధార్థ విముక్తి కలిగించు నీరు త్రాగుటకు ఇస్లాం, దువాయె ఫాతిహా ఉత్తమోత్తమ మార్గము.**

అల్లాహ్ తో ఆధ్యాత్మిక పరిపూర్ణ సంబంధమేర్పచుటకు మూలాధారము ఇస్లాం, దువాయె ఫాతిహా అని మనకు పవిత్ర ఖురాన్ బోధించును, అనగా ముందు తన జీవితమంతయు అల్లాహ్ మార్గములో అంకితము చేయుట, ఆ తర్వాత ఫాతిహా అధ్యాయము ముస్లిములకు నేర్పిన, బోధించిన ప్రార్థనలో నిమగ్నమగుట, ఇస్లాం సారాంశమంతము ఈ రెండు విషయములతోనే ముడిబడి యున్నది, ప్రపంచంలో అల్లాహ్‌ను చేరుటకు, యధార్థ విముక్తి కలిగించు నీరు త్రాగుటకు ఇస్లాం, దువాయె ఫాతిహా ఉత్తమోత్తమ మార్గము. మానవ అత్యున్నత ప్రగతి అల్లాహ్‌తో కలిగి యుండుటకు సృష్టి శాసనము విధించిన మార్గము ఇదొక్కటే, ఇస్లాం భావపు ఆధ్యాత్మిక మంటలో ప్రవేశించి దువాయె ఫాతిహాలో నిమగ్నమైన వారే అల్లాహ్‌ను పొందెదరు, ఇస్లాం అనగానేమి ? మన అధమమైన జీవితమును భస్మము చేసి, మన అసత్య ఆరాధ్యాలను కాల్చివేసి, సత్యమైన, పవిత్రమైన ఆరాధ్యునికి మన ప్రాణము, మన ధనము, మన గౌరవ మర్యాదలనర్పించునదే ఇస్లాం. ఇట్టి చెలిమలో ప్రవేశించి మనము ఒక క్రొత్త జీవితపు నీరును త్రాగెదము. మన ఆధ్యాత్మిక శక్తులన్నియు అల్లాహ్‌తో బాంధవ్యములు ఒకదానితో నొకటి సంబంధమేర్పరచుకొనినట్లు అతకి పోవును, పిడుగు మంట వలే ఒక మంట మనసులో నుండి వెళ్ళును, ఒక మంట పైనుండి మనపై దిగును, ఈ రెండు జ్వాలల కలయికతో మన అత్యాశలన్నియు, అల్లాహ్ తప్ప ఆరాధ్యుల ప్రేమ భస్మమగును, మనము మన మొదటి జీవితంను వదిలెదము, ఈస్థితి నామమును పవిత్ర ఖురాన్ ప్రకారము ఇస్లాం అనబడును. ఇస్లాంతో మన కామవాంఛలకు మరణమావరించును, ప్రార్థన వలన మనము మరల జీవింతుము. ఈ రెండవ జీవితము కొరకు అల్లాహ్ సువార్త చాలా అవసరము. ఈ స్థాయిని చేరుటను అల్లాహ్ కలయిక అందురు, అనగా అల్లాహ్ ధర్శనమగును,ఈ దశలో చేరి మానవుడు అల్లాహ్ ను కనులతో చూచినట్లు అతనిలో లీనమగును, అతనికి శక్తినివ్వబడును, అతని సర్వేంద్రియములు సర్వ అంతర శక్తులు ప్రకాశింప జేయబడును, పవిత్ర జీవిత ఆకర్షణ బలముగా మొదలగును. ఈ దశను చేరినప్పడే అల్లాహ్ మానవుని కనులగును దానితో అతడు చూచును, అతడు మాటలాడు నాలుక అగును. అతడు దాడి చేయు చేతులగును, అతడు విను చెవులగును, అతడు నడుచు పాదములగును, ఈ దశను సూచించుచు అల్లాహ్ ఇట్లనును “యదుల్లాహి ఫౌక ఐదీహిం” వారి చేతులపైనున్న అతని చేయి అల్లాహ్ చేయి.

మరల ఇట్లనెను '' **వమా రమైత ఇజ్ రమైత వలాకిన్నల్లాహ రమా** ” అనగా రువ్వినది నీవు కావు, అల్లాహ్ రువ్వెను. మొత్తముపై ఈ దశలో అల్లాహ్‌తో అద్భుత స్నేహము ఏర్పడును. అల్లాహ్ పవిత్ర సమ్మతము ఆత్మ నరనరాలలో వ్యాపించును. బలహీనముగా నుండి నైతిక శక్తులు పాతుకొనిన పర్వతముల వలే గోచరించును. తెలివితేటలు రమ్యముగా మారును. ఇదే అల్లాహ్ నుడువు ఈ సూక్తి భావము.

“ **వ అయ్యదహుం బిరూహిమ్మిన్‌హు** ” ఈ దశలో ప్రేమ కాలువలు పొంగుచు అల్లాహ్ కొరకు మరణించుట, అల్లాహ్ కొరకు వేల దు:ఖములను సహించుట, అగౌరవపాలగుట ఒక గడ్డిపోసను విరుచుటతో సమానమగును. అల్లాహ్ వైపు ఆకర్షింపబడి ఎవరు లాగుచున్నాడో ఎరుగడు. ఒక అదృశ్య చేయి అతనిని మోయుచు తిరుగును. అల్లాహ్ ఇష్టములను పూర్తిచేయుట అతని జీవితముఖ్యోద్దేశమగును. ఈ దశలో అల్లాహ్ చాలా సమీపములో గోచరించును. అతడు నుడివినట్లు “ **వ నహ్ను అక్‌రబు ఇలైహి మిన్ హబలిల్ వరీద్** ” అనగా అతనికి మేము అతని ప్రాణధమని కంటే సమీపములో నున్నాము. ఈ దశలో ఈ స్థితిలో గల మానవుడు పక్వమై స్వయముగా వృక్షము నుండి పడిపోవు ఫలమువలే నుండును. ఈ విధముగానే ఈ స్థితిగల మానవుని అధమ సంబంధములు మాయమగును. అతని సంబంధము అల్లాహ్‌తో ధృఢమై అతడు జనులతో దూరమై అల్లాహ్‌తో సంభాషించును, సంబోధింపబడును. ఈ స్థితిని పొందుటకు పూర్వము తెరువబడినట్లు ఇప్పడు కూడ ద్వారములు తెరువబడి యున్నవి. ఇప్పడు కూడ అల్లాహ్ అనుగ్రహము ఈ భాగ్యము అన్వేషించు వారికి ముందిచ్చినట్లు ప్రసాదించును. కాని ఈ మార్గము కేవలము నోటి మాటలతో లభించదు, కేవలం బూటకములు, ఆడంబరములతో ఈ ద్వారము తెరుచుకోదు, కోరువారు అధికులున్నారు, కాని పొందు వారు అరుదు, దీనికి కారణమేమి ? ఈ దశలో నిజమైన జిజ్ఞాస అన్వేషణ పైననే ఆధారపడి యున్నది, మాటలు ప్రళయ దినము వరకు మాటలాడుము, కాని లాభమేమి ? ఈ మార్గపు మొదటి షరతు సత్యముతో ఈ మంటలో కాలిడుట, కాని జనులు భయపడుచు పలాయనమగుదురు, శ్రద్దతో కార్యసిద్ధి లేనిచో ఉత్తమాటలు పనికి రానివి, దీని గూర్చి అల్లాహ్ జల్లషానహు ఇట్లు బోధించెను “ **వఇజా స అలక ఇబాదీ అన్నీ ఫఇన్నీ ఖరీబ్. ఉజీబు దావతద్దాఇ ఇజా దఆని ఫల్ యస్తజీబూలీ వల్ యూమినూబీ లఅల్లహుం యర్శుదూన్** '' అనగా నా దాసులు నాగురించి అతడెక్కడున్నాడని ప్రశ్నించినచో వారితో ఇట్లనుము, అతడు మీకు చాలా సమీపములో నున్నాడు. నేను ప్రార్దించు వారి ప్రార్దనలు వినెదను, కానుక వారు ప్రార్దనల ద్వార నా కలయిక వెతకవలెను, కృతార్ధులగుటకు నన్ను విశ్వసించుము.

(రూహాని ఖజాయిన్ సంపుటి : 10, ఇస్లామి ఉసూల్ కి ఫిలాసఫి, పుట 394 నుండి 396)

★★★★★

**సంకల్పము, కర్మలో శుభములు కలుగుటకు దుఆ**

హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఏదేని పని చేయుటకు సంకల్పించినప్పుడు ఇట్లు దుఆ (ప్రార్థన) చేసేవారని హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తఆలా అన్‌హు ఎల్లేఖించారు.

اَللّٰهُمَّ خِرْلِيْ وَاخْتَرْلِيْ

(అల్లాహుమ్మ ఖిర్లీ వఖ్తర్లీ)

అనగా ఓ నా అల్లాహ్! నా కొరకు మేలు జరిగే విధముగా చేయుము. నా కొరకు మంచినే ఎన్నుకొనుము.

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబికులు: హైద్రాబాద్

# జుమా ప్రసంగము

యువతి, యువకుల వివాహ సంబంధ విషయాలు, వివాహముల అనంతరం వైవాహిక జీవిత సమస్యలు ఈ రెండును కుటుంబాలలో ఆందోళన, వ్యాకులతకు కారణమగుచున్నవి. వివాహముల అనంతరం ఏర్పడు సంసార జీవిత సమస్యలు కేవలం భార్యా భర్తలకే పరిమితం గాకుండా ఇరుపక్షముల వారి తల్లిదండ్రులకు కూడ ఇబ్బందికరంగా మారును. ఈ సమస్య ఇంతటితోనే సద్దుమణగకపోగా ఒకవేళ వారికి సంతానము కలిగినచో సంతానములో కూడ ఆందోళన కలిగించును. కొన్ని సందర్భాలలో ఈ కారణం వలన సంతానము ధార్మిక, ప్రాపంచికంగా తప్పుదారి కూడ పట్టును. తల్లిదండ్రులకు, కుటుంబీకులకు వీటి వలన మరిన్ని ఇబ్బందులు ఎదురవును.

ఒక వైపు అమ్మాయిల వివాహ విషయంలో సమస్యలు ఎదురవుచున్నాయి, తల్లిదండ్రులు విద్యను సాకుగా చూపి సరియైన వయసులో వివాహము జరిపించరు. వివాహము జరిగిన తరువాత వారు వయస్సులో పెద్దవారైనందున, అధికముగా విద్యనభ్యసించినందున వారి మధ్య (understanding) అనగా పరస్పరం మనసులు కలవడం లేదని వైవాహిక జీవితంలో దూరము, మనస్పర్థలు ఏర్పడుతుంటాయి.

దీనికి కారణం వివాహ బంధానికి కావలసిన స్పష్టమైన సత్యములను అబ్బాయిలు, అమ్మాయిలు మాట్లాడుకోకపోవడమే. వివాహ సమయంలో పఠించే సూక్తులలో ప్రత్యేకించి స్పష్టమైన సత్యమును అవలంభించుమని ఆదేశించడమైనది. అయినా కూడా అన్ని విషయాలు ఒకరు మరొకరికి చెప్పుకోరు. కొన్ని సార్లు విద్యార్హతలు, నివాసపరంగా సమానంగా లేకున్నను అంతా సర్దుకుంటుందని తల్లిదండ్రులు బలవంతముగా అమ్మాయిల వివాహములు చేయిస్తారు.

ఒక వైపు మనము అహ్మదీయులమని చెప్పుకొంటాము. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత నిస్తామని ప్రకటించుకుంటాము. అటులైనచో మనకు పవిత్ర ఖుర్‌ఆన్, హదీసులు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధనలలో లభించే ధార్మిక బోధనల ఆధారంగా దీనికి పరిష్కారము అన్వేషించవలెను. మనము ఇస్లాంను స్వీకరించడం, మనము ముస్లిములగుట మన అదృష్టము. ఎట్టి స్థితిలోనైనా ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిస్తామని మనతో ప్రతిజ్ఞ తీసుకున్న హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను మనము విశ్వసించాము. ఈ ప్రతిజ్ఞను మనము వివిధ సందర్భాలలో చేస్తూ వుంటాము. కాని దీనిని ఆచరించవలసిన సమయము వచ్చినప్పుడు మరచిపోతాము.

"నికాహ్ ఎవరితో జరగవలసియున్నదో అతడు సత్కార్యుడు, మంచి ఆరోగ్యము కలిగి ఏదేని ఇబ్బంది లేక పీడనమునకు కారకుడు కాదని మాత్రమే చూడవలెను. ధర్మములో జాతికి ఎలాంటి ప్రాముఖ్యత లేదు, కేవలం నిష్టాపరత, సత్కార్యముకే ప్రాముఖ్యత గలదు.

కాని కొందరు యువకులు వారి బాధ్యత రహితము వలన, తల్లిదండ్రుల ఒత్తిడి వలన తల్లిదండ్రులతోనే ఉంటారు. వారు వేరుగా ఉండుటకు గృహమును కొనుగోలు చేయు స్థోమత కూడ వారికి ఉంటుంది లేదా అద్దెకు ఉండే స్థోమతైన ఉంటుంది. కాని వారు తలిదండ్రులు వృద్ధులు కావున వారి వద్దనే ఉంటున్నామని సాకును చూపుతూ ఉంటారు. వాస్తవానికి ఇతర సోదర, సోదరీమణులు కూడ తల్లిదండ్రులతో ఉంటారు. ఒకవేళ ఇతర సోదర సోదరీమణులు ఎవరు లేకున్ననువారి తల్లిదండ్రుల ఆరోగ్యము క్షేమముగానే యుండును. ఇందులో కేవలం అబ్బాయి తల్లిదండ్రుల పట్టు ఉంటుంది.

ఏది ఏమైనప్పటికి మహిళలతో ఉత్తమముగా నడుచుకోగలరని అల్లాహ్ తాలా అనేక సందర్భాలలో తెలియజేయడం జరిగినది. కావున ఈ విషయాన్ని పురుషులు ఎల్లప్పుడు జ్ఞప్తియందుంచుకోవాలి.

ఒకవేళ పురుషులు అనుమతిగల ఏదేని కారణం వలన రెండో వివాహం చేసుకోదలచినచో మీరు అల్లరి చేయకూడదు. అల్లాహ్ తాలా ఈ దుస్థితి మీకు కల్గించకూడదని దుఆ చేసుకునే హక్కు మీకు గలదు. అదే విధముగా వారు (అ) పురుషులను ఉద్దేశించి ఇట్లనిరి: కేవలం కోరికలు తీర్చుకోవడం కోసమే వివాహం చేసుకోవాలని సంకల్పించకూడదు.

ఓ మహిళలారా! మీ భర్తలు రెండవ వివాహం చేసుకొనుటకు నిశ్చయించుకున్నచో మీరు దేవునిని నిందించకుండా మమ్ము ఈ కష్టాల నుండి సమస్యలనుండి కాపాడమని దేవునితో దుఆ చేసుకోగలరు. రెండు వివాహాలు చేసుకొని వారి ఇరువురి మధ్య సమన్యాయమును పాటించని పురుషుడు తప్పక దేవుని శిక్షకు గురిఅవును. కాని మీరు దేవుని శాసనాన్ని ధిక్కరించి దైవాగ్రహానకు గురి కాకుము. ప్రతి ఒక్కరు వారి కర్మలను గూర్చి ప్రశ్నించబడుదురు. దేవుని దృష్టిలో నీవు పవిత్రురాలిగా మారినచో దేవుడు నీ భర్తను కూడ పవిత్రునిగానే మార్చును.

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 03 మార్చి 2017 (03 షహాదత్ 1396 హి.షు) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ ۙ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

యువతి, యువకుల వివాహ సంబంధ విషయాలు, వివాహముల అనంతరం వైవాహిక జీవిత సమస్యలు ఈ రెండును కుటుంబాలలో ఆందోళన, వ్యాకులతకు కారణమగుచున్నవి. వివాహముల అనంతరం ఏర్పడు సంసార జీవిత సమస్యలు కేవలం భార్యా భర్తలకే పరిమితం గాకుండా ఇరుపక్షముల వారి తల్లిదండ్రులకు కూడ ఇబ్బందికరంగా మారును. ఈ సమస్య ఇంతటితోనే సద్దుమణగకపోగా ఒకవేళ వారికి సంతానము కలిగినచో సంతానములో కూడ ఆందోళన కలిగించును. కొన్ని సందర్భాలలో ఈ కారణం వలన సంతానము ధార్మిక, ప్రాపంచికంగా తప్పుదారి కూడ పట్టును. తల్లిదండ్రులకు, కుటుంబీకులకు వీటి వలన మరిన్ని ఇబ్బందులు ఎదురవును. ఒక రకంగా వరుస ఇబ్బందులు మొదలగును. ఇటువంటి సమస్యలు దాదాపు ప్రతి రోజు నాకు తపాలా ద్వారా చేరుతాయి. లేదా భేటి అయినప్పుడు ప్రజలు నాతో తమ సమస్యల గురించి విన్నవించుకొందురు.

ఒక వైపు అమ్మాయిల వివాహ విషయంలో సమస్యలు ఎదురవుచున్నాయి, తల్లిదండ్రులు విద్యను సాకుగా చూపి సరియైన వయసులో వివాహము జరిపించరు. వివాహము జరిగిన తరువాత వారు వయస్సులో పెద్దవారైనందున, అధికముగా విద్యనభ్యసించినందున వారి మధ్య (understanding) అనగా పరస్పరం మనసులు కలవడం లేదని వైవాహిక జీవితంలో దూరము, మనస్పర్థలు ఏర్పడుతుంటాయి.

కొందరి అమ్మాయిల విషయములో తెలుస్తున్నదేమనగా స్నేహితురాళ్లు ఈ దేశంలో మీకు చాలా హక్కులు గలవని, అందుకే మీ భర్తల నుండి మీ హక్కులను కోరుకొనుమని, ఫలాన ఫలాన ఏర్పాట్లు చేయమని ప్రశ్నించుమనే తప్పుడు ఆలోచనలను వారి హృదయాలలో కల్పించుచున్నారు. అబ్బాయి-అమ్మాయి లేదా భార్యా భర్తల మధ్య నమ్మకము సన్నగిల్లేటట్లు లేదా అనుమానాములు, సందేహములు ఏర్పడేటట్లు తల్లిదండ్రులు స్వయముగా కొన్ని సార్లు అమ్మాయిలకు కొన్ని విషయాలు నేర్పుతుంటారు.

విచారమేమనగా పాకిస్తాన్ నుండి వివాహము చేసుకొని వచ్చిన అనగా పశ్చిమ దేశములకు వచ్చిన అమ్మాయిలు కూడ ఇక్కడి స్వాతంత్ర్యమును చూచి ఇక్కడి వాతావరణముతో ప్రభావితమై తప్పుడు కోరికలు కోరడం మొదలు పెట్టుతారు. కొన్ని సందర్భాలలో వైవాహిక జీవితం ప్రారంభించక ముందే ఇక్కడికి చేరుకొని వివాహ బంధాలను తెంచుకుంటారు. ఈ పరిస్థితి కేవలంఅమ్మాయిలది మాత్రమే కాదు, అబ్బాయిలు కూడ ఇలాగే చేయుచున్నారు. అబ్బాయిల కంటే అమ్మాయిలలో ఈ సమస్య కొంచెం

ఎక్కువగానే యున్నది. దీనికి కారణం వివాహ బంధానికి కావలసిన స్పష్టమైన సత్యములను అబ్బాయిలు, అమ్మాయిలు మాట్లాడుకోకపోవడమే. వివాహ సమయంలో పఠించే సూక్తులలో ప్రత్యేకించి స్పష్టమైన సత్యమును అవలంభించుమని ఆదేశించడమైనది. అయినా కూడా అన్ని విషయాలు ఒకరు మరొకరికి చెప్పుకోరు. కొన్ని సార్లు విద్యార్హతలు, నివాసపరంగా సమానంగా లేకున్నను అంతా సర్దుకుంటుందని తల్లిదండ్రులు బలవంతముగా అమ్మాయిల వివాహములు చేయిస్తారు.

అదే విధముగా కొందరు అబ్బాయిలు వేరొక చోట వివాహం చేసుకొనుటకు ఆసక్తిని కనబర్చుతుంటారు. కాని తల్లి దండ్రుల మాటలను తిరస్కరించలేక పాకిస్తాన్ నుండి వివాహం చేసుకుంటారు. లేదా ఇక్కడ ఉఉన్న వారి బంధువులలో ఒకరిని వారి తల్లిదండ్రుల ఇష్టానుసారం వివాహం చేసుకుంటారు. కొంత కాలమైన తరువాత వారిపై దౌర్జన్యం చేస్తుంటారు. ముందుగా భర్త నుండి అవమానం ఎదురవ్వగా, తరువాత అత్తమామలు ఒకప్పుడు వారే ఇష్టపడి వారి కుమారునికి వివాహం చేస్తారు, కూడ వారిపై దౌర్జన్యం చేయడం ప్రారంభిస్తారు. ఆ తరువాత ఇతర బంధువులు కూడా వారిని అవమానించడం మొదలు పెట్టుతారు. మొత్తానికి ఈ విషయంలో అబ్బాయిలైనను అమ్మాయిలైనను, ఒక వైపు అత్తగారైనను రెండవ వైపు తల్లిగారైనను ఏ ఒక్కరిపై వంద శాతం నింద మోపలేము. కొన్ని సందర్భాలలో అమ్మాయిల తప్పు యుండగా మరి కొన్ని సందర్భాలలో అబ్బాయిల తప్పు యుండును.

నేను చెప్పినట్లు సంసార జీవిత సమస్యలు సంతానముపై ప్రభావము వేయును. చాలా కాలం వరకుకలసి జీవించి, అనేక మంది సంతానాన్ని పొంది, ఎంతో అన్యోన్యముగా, ఆప్యాయతగా జీవించే వైవాహిక జీవితంలో భర్త మెదడులో ఒక్కసారిగా ఏదో పురుగు తిరుగుతుంది. ఇకపై నేను నా భార్యతో జీవితం గడపలేనని, అందుకే మెదటి భార్యకు విడాకులు ఇచ్చి, రెండవ వివాహం చేసుకుంటానని వాగుతుంటాడు. లేదా కొంత కాలం వైవాహిక జీవితం గడిపిన తరువాత నేను ఎన్నో అవమానాలను భరిస్తూ ఇంతకాలం నా భర్త జీవితం గడిపాను కాని, ఇకపై నాకు ఓర్పు లేదు, అందుకే నేను నా భర్త నుండి నాకు స్వతంత్రము కావాలని కొందరు భార్యలు కోరుకుంటారు. ఇక్కడ నేను మరొక విషయమును తెలుప దలుచుకున్నాను. అదేమిటనగా, జమాఅత్ వ్యవస్థలో అబ్బాయిల కన్న ఎక్కువగా అమ్మాయిలే వైవాహిక జీవితం నుండి విముక్తి కావాలని ధరఖాస్తులు చేస్తుంటారు. ఖజా విభాగంలో అమ్మాయిల ధరఖాస్తులే ఎక్కువగా వస్తుంటాయి. మొత్తానికి ఇలాంటి పరిస్థితుల వలన పిల్లలు చాలా ప్రభావానికి గురి అవుతుంటారు. తల్లిదండ్రులు విడిపోయిన తరువాత పిల్లలు ఎవరి దగ్గర యున్నను మానసికంగా, ఆలోచన పరంగా ప్రవర్తనల పరంగా, ఇతర సామర్థ్యముల పరంగా ప్రభావితులవుతారనే విషయమును ప్రాపంచిక పరమైన ఎన్నో సంస్థలు కూడ అవగాహన కల్పించుచున్నాయి. మొత్తానికి ఈ దుస్థితికి కారకులు ఎవరైనను అనుభవించవలసినదే, పాశ్చత్య దేశాలలో భవిష్యత్తు ఏర్పాటు చేసుకున్నందు వలన సమస్యలను సృష్టిస్తుంటారని, వైవాహిక జీవితాన్ని నడపలేక పోవుచున్నారని, లేదా కొన్ని కారణాల వలన మేము తల్లిదండ్రులతో ఉండాలని ఆశించినచో, అందుకు అమ్మాయిలు సిద్ధముగా లేకపోవుచున్నారని, లేదా వారికి ధార్మిక విజ్ఞానం లేదని లేదా అబ్బాయిలతో కొన్ని అసాధ్య కోరికలు కోరుకుంటారని ఉదా॥ వివాహమైన వెంటనే వేరుగా ఉండాలని లేదా ఒక స్వంత గృహమును కొనుగోలు చేయాలని పట్టు పడుతుంటారని కొందరు అబ్బాయిలు అమ్మాయిలపై ఫిర్యాదులు చేస్తుంటారు.

మరి కొన్ని సందర్భాలలో భార్యా భర్తల సమస్యలలో అమ్మాయి తల్లిదండ్రుల జోక్యము కూడ ఉండును.

కొన్ని సార్లు అసలు విషయములు చెప్పనందున, ఇద్దరు స్పష్టమైన సత్యమును అనుసరించ నందున సమస్యలు తలెత్తును. నేనింతకు ముందు చెప్పినట్లు స్పష్టమైన సత్యముతో మాట్లాడరు. ఇదెంతో ముఖ్యమైన విషయము. ఇదే విధముగా అమ్మాయిల హృదయములలో కూడ అబ్బాయి, అతని కుటుంబీకుల గురించి కొన్ని విషయములు ఏర్పడును. ఉదా॥ అబ్బాయి తల్లి లేదా సమీప బంధువులు ఎల్లప్పుడు అమ్మాయి ముందట మా అబ్బాయి ఎంతో మంచివాడని అబ్బాయిని ప్రశంసించుచుందురు, మా అబ్బాయి ఇలాంటి వాడు, మా అబ్బాయి అలాంటి వాడు అని పొగడుచూ ఏదో ఒక రకంగా అమ్మాయిని తక్కువ చేసి చూపడానికి ప్రయత్నిస్తుంటారు. ఉదా॥ అమ్మాయి పొట్టిగా ఉన్నది, లావుగా ఉన్నది, ఎరుపు రంగులో లేదు లాంటివి. ఒకవేళ అమ్మాయి ఏదేని ఉధ్యోగం చేయుచున్నచో అప్పుడు కూడా ఈ విధముగానే నిందలు వేస్తుంటారు. ఇదే విధముగానే అమ్మాయి అబ్బాయిల, భార్యా భర్తల వ్యవహారములు గలవు. వీటిలో కూడ అబ్బాయి తరపువారు జోక్యము కల్పించుకొందురు. అబ్బాయిలు తమ వివాహ బాధ్యతలు నెరవేర్చడం లేదని, బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని కూడ కొందరు అమ్మాయిలు ఫిర్యాదు చేస్తుంటారు. ే ఇక్కడి వాతవారణంకు ప్రభావితులైన మన అహ్మదీయ యువకులు కూడ 25, 26 సంవత్సరాల వయస్సు వచ్చినను మాకు ఇంకా వివాహ వయస్సు రాలేదని తెలుపుకొనుచూ తమను తాము బాలలుగానే భావించుకొందురు. ఇక్కడి వాతవారణానికి అలవాటు పడిన మన ఆసియా దేశస్థులకు కూడ ఈ జబ్బే అంటుకున్నది. మేము ఇంకా చిన్న పిల్లలమే, మేము బాధ్యతలను నిర్వర్తించలేమని చెప్పుకొందురు. అలాంటప్పుడు మరి వారు వివాహంలు ఎందుకు చేసుకోవాలి. ఏది ఏమైనప్పటికి ఇలాంటి ఫిర్యాదుల పరంపర మొదలై ఇరువురి తరపున కొనసాగుచుండును.

నేను ముందుగా తెల్పినట్లు, చాలా కాలం వరకు సహజీవనం సాగించిన తరువాత, పిల్లలు పెద్దవారైన తరువాత కూడ సమస్యలు ఎదురవుతుంటాయి. ఆ సమస్యలన్ని చిన్న పిల్లల సమస్యల వలే యుండును. అసహనం, తప్పుడు స్నేహాలు ఇలాంటి సమస్యలకు దారి తీయును. ఈ సమస్యలకు గల కారణమును ఒక్క వాక్యములో చెప్పాలంటే ధర్మము నుండి దూరము, ధార్మిక బోధనలు తెలియకపోవడం, అనాసక్తి, ప్రపంచము, ప్రాపంచిక వస్తువుల పట్ల ఆసక్తే ఇందుకు కారణం. ఈ సమస్యలకు పరిష్కారమును అన్వేషించదలచినచో ధార్మిక బోధన అధారంగా అన్వేషించవలెను.

ఒక వైపు మనము అహ్మదీయులమని చెప్పుకొంటాము. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత నిస్తామని ప్రకటించుకుంటాము. అటులైనచో మనకు పవిత్ర ఖుర్ఆన్, హదీసులు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధనలలో లభించే ధార్మిక బోధనల ఆధారంగా దీనికి పరిష్కారము అన్వేషించవలెను. మనము ఇస్లాంను స్వీకరించడం, మనము ముస్లిములగుట మన అదృష్టము. ఎట్టి స్థితిలోనైనా ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిస్తామని మనతో ప్రతిజ్ఞ తీసుకున్న హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను మనము విశ్వసించాము. ఈ ప్రతిజ్ఞను మనము వివిధ సందర్భాలలో చేస్తూ వుంటాము. కాని దీనిని ఆచరించవలసిన సమయము వచ్చినప్పుడు మరచిపోతాము. బాహ్య రూపంలో ఎంతో మంచిగా సేవలు చేయువారు కూడ వివాహ సందర్భమున దీనిని మరచిపోతుంటారు. వాస్తవానికి వివాహ సమయమున ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత నివ్వవలెనని మనకు ప్రత్యేకంగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఆదేశమందినది. ధర్మమునకు ప్రాధాన్యతనివ్వగా ఒకవేళ ప్రపంచము లభించినచో దానిని దైవానుగ్రహముగా భావించుము. ప్రాపంచికుల భాషలో చెప్పదలచినచో ఇది మనకు ప్రోత్సాహం (బోనస్) లాంటిది. కాని ప్రపంచము వైపు మ్రొగ్గు చూపుతూ ధర్మమునకు ప్రాధాన్యత నిచ్చేదనని తెల్పుకున్నచో సమస్యలే తలెత్తును. ఎందుకనగా వారి మాటలలో సత్యము లేదు. వివాహ సంబంధ అన్వేషణలో ప్రాధాన్యత క్రమంలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిన విషయమును మనము సదా గుర్తుంచుకోవలెను. దీనిని హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు ఇట్లు తెలిపిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించిరి. స్త్రీని నాలుగు కారణముల చేత వివాహమాడుతారు. ఆమె ధనము వలన, ఆమె వంశము వలన, ఆమె సౌందర్యము వలన, ఆమె ధార్మికత వలన. మీరు ధార్మికురాలిని ఎన్నుకొనుము. తద్వారా అల్లాహ్ మీకు మేలు కలిగించును. (సహీ బుఖారి కితాబున్నిఖా, బాబుల్ అక్వా ఫిద్దీన్, హదీస్ సంఖ్య 5090). ఒకవేళ అబ్బాయి, అబ్బాయి కుటుంబీకులు ఈ విషయమును గుర్తుంచుకొన్నచో, ఇదే విధముగా అమ్మాయిలు, అమ్మాయి కుటుంబీకులు కూడ ధర్మమునకు తమ ప్రాధాన్యతనిచ్చినచో అమ్మాయి, అబ్బాయి, వారి కుటుంబీకుల గురించి తలెత్తే అనేక ఫిర్యాదులు దూరమైపోవును. ధార్మికురాలైన అమ్మాయిని అన్వేషించు, ధర్మమునకు ప్రాధాన్యతనిచ్చు అబ్బాయి తన ఆచరణలను ధార్మిక బోధనకు అనుగుణముగా మార్చుకొనును. ధార్మిక బోధనను ఆచరించే వారి గృహములో చిన్న చిన్న విషయాలలో పీడనము, అశాంతి ఏర్పడదు. అబ్బాయి కుటుంబీకులు కూడ అమ్మాయి కొరకు ఇబ్బందులను సృష్టించరు.

ధార్మికమునకు ప్రాధాన్యత నిచ్చు విషయం ఉత్తమమే అయినను కొన్ని జంటల విషయంలో ఇది సత్ఫలితాలను ఇవ్వదు. అందుకే వివాహ సంబంధముల కంటే ముందు ఇస్తిఖారహ్ చేయాలని ఇస్లాం బోధన సూచించు చున్నది.

(సహీ బుఖారి కితాబు ద్దావత్ బాబ్ అద్దువావు ఇందల్ ఇస్తఖార హదీస్ సంఖ్య 6382)

సంబంధము మేలు కలిగించవలెనని లేదా ఈ బంధుత్వములో ఏదేని చెడు యున్నచో ఇందులో ఆటంకము ఏర్పాటు చేయమని అల్లాహ్ తఆలాతో దుఆ చేయవలెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజి ఒక సందర్భమున ఎంతో ఉత్తమ మార్గంను తెలిపిరి. " నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మనకు ఒక ఉత్తమమైన మార్గమును చూపి మనపై గొప్ప ఉపకారము చేశారు. మనము దానిని ఆచరించినచో నికాహ్ తప్పక సుఃఖము నందించును.

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

పవిత్ర ఖుర్‌ఆన్‌లో పేర్కొనబడినట్లు వివాహ లక్ష్యముల, ఉద్దేశముల వలన కల్గే సు:ఖములు, మనశ్శాంతులు మనకు ఆ మార్గము ద్వారా తప్పక చేకూరును. తెలిపిన మొట్టమొదటి ఉపాయము ఏమనగా నికాహ్ ఉద్దేశము ధర్మము కావలెను. అనగా ధర్మమును అన్వేషించవలెను. సౌందర్యముపై ఆసక్తి లేదా ధనమును పొందుట లేదా గొప్ప వంశము మాత్రమే ఇందుకు కారణము కాకూడదు. మొదటగా సదుద్దేశము కలిగియుండవలెను. నికాహ్ కంటే ముందు అధికముగా ఇస్తిఖారహ్ చేయండి!

(ఖుత్బాతే నూర్, పుట 518-519, ఖుత్బా డిసంబర్ 25, 1911)

ఇందులో నాకు మనశ్శాంతి, మేలు యున్నచో ఈ సంబంధము ఏర్పడవలెనని అల్లాహ్ తఆలాతో దుఆ చేసినచో అల్లాహ్ తఆలా శుభముతో సంసార జీవితము విజయవంతముగా సాగిపోవును. కాని వివాహము తరువాత కూడ షైతాన్ దాడులు చేయుననే విషయమును గుర్తుంచుకొనుము. అందుకే సంసార జీవితము మనశ్శాంతి, ప్రేమానురాగముతో గడిచిపోవాలని ఎల్లప్పుడు దుఆ చేయవలెను.

ఇస్తిఖారహ్ ప్రాముఖ్యతను మరింతగా వివరించుచు హ్రజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజి ఇట్లు ఉపదేశించారు."పెద్ద పెద్ద కార్యములలో నికాహ్ కూడ ఒక కార్యము. ప్రతి ఒక్కరు ఉన్నత కుటుంబము నుండి వివాహం చేసుకోవాలని తాపత్రయ పడుదురు. వంశపరముగా కూడ గొప్పవారై యుండాలని కోరుకుందురు. వారి వద్ద ధనము అధికముగా ఉండవలెను. అధికారము, ప్రభావము ఉన్నవారై యుండవలెను. అందముగా, యవ్వనముగా ఉండాలని ఆశిస్తుంటారు. కాని మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ధార్మికతగల వ్యక్తులను ఎంచుకొనుటకు ప్రయత్నించమని ఆదేశించిరి. కాని మనకు వారి వాస్తవమును గూర్చి, వారి వ్యక్తిత్వంను గూర్చి, వారి అలవాట్లను గూర్చి, వారి న్యాసములను గూర్చి పూర్తిగా తెలుసుకొనుట కష్టతరమగును. త్వరగా ఈ విషయములు మనకు తెలియవు. అందుకోసమే ఇస్తఖార చేయమని ఆదేశించడమైనది."

(ఖుత్బాతే నూర్, పుట 254, ఖుత్బా సెప్టెంబర్ 13, 1907)

మరల వారు ఇట్లు తెల్పిరి: ఫలితము మనకు తెలియదు. కాని అల్లాహ్ తఆలాకు భవిష్యత్తు తెలుసు. కనుక మొదట మంచిగా ఇస్తిఖారహ్ చేసి అల్లాహ్ తఆలాతో సహాయము కోరుము.

(ఖుత్బాతే నూర్, పుట 478, ఖుత్బా ఆగష్టు 326, 1910)

ఖుత్బా నికాహ్‌లో చదివే సూక్తుల ఆధారముగా వారిట్లు తెలిపిరి. దైవ భీతిని దృష్టిలో యుంచుకొని రక్త సంబంధములను పాటించుము. స్పష్టమైన సత్యము పలుకుము. మీరు మీ భవిష్యత్తు కొరకు ఏమి పంపుచున్నారో పరిశీలించుకొనుము. జీవిత విజయములను మీరు చూడదలచినచో దైవ భీతి చాలా ముఖ్యము. అందుకే ఇస్తఖార తరువాత వివాహ సమయం వచ్చినప్పుడు ఈ దుఆలతో సహాయమును వేడుకొనుము, తమ ఆచరణలను, అలవాట్లల ఫలితములను గూర్చి తెలుసుకొనుటకు ప్రయత్నించుమని మనకు వారు (ర) సూచించిరి. నికాహ్ శుభాకంక్షలు తెలిపే సందర్భమున కూడ ఆంహ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ నేర్పించిరి. بارك الله لك وبارك عليك وجمع بينكما في الخير అనగా అల్లాహ్ తఆలా మీకు శుభము కలిగించుగాక! మీరిద్దరిపై శుభమును పంపుగాక! మీరిద్దరిని పుణ్యముపై కలుపుగాక! (ఖుత్బాతే నూర్, పుట 519-520, ఖుత్బా డిసంబర్ 25, 1911) కావున ఈ విధముగా ప్రతి సందర్భమున మంచి, శుభముల దుఆ చేయబడును. అప్పుడే బంధుత్వములు శుభములు కలిగియుండును.

కొందరు పాకిస్తాన్, భారత సమాజ ప్రభావము వలన ఇప్పటికి వంశము, జాతి సమస్యలో చిక్కుకొని యున్నారు. కాని సంబంధములు వచ్చినప్పుడు దుఆ చేయాలని అల్లాహ్ తఆలా ఆదేశించుచున్నాడు. దుఆ చేయుము, ఇస్తిఖారహ్ చేయుము, ధర్మమునకు ప్రాధాన్యతనివ్వుము. దుఆ చేసే బదులు, ధర్మమునకు ప్రాధాన్యతనిచ్చే బదులు వంశము, జాతికి ప్రాధాన్యతనిస్తారు.

హ్రజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. "నికాహ్ ఎవరితో జరగవలసియున్నదో అతడు సత్కార్యుడు, మంచి ఆరోగ్యము కలిగి ఏదేని ఇబ్బంది లేక పీడనమునకు కారకుడు కాదని మాత్రమే చూడవలెను. ధర్మములో జాతికి ఎలాంటి ప్రాముఖ్యత లేదు, కేవలం నిష్టాపరత, సత్కార్యముకే ప్రాముఖ్యత గలదు.

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 46, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

కావున దైవభీతిని చూడవలెను. ఇదే ప్రాథమిక సూత్రము. ఇతర విషయములన్నియు దురాచారములే. సమానత్వము చూడవలెనను ఆదేశము గలదు. సమానత్వము చూడవలెను. కాని ఇందులో కూడ కఠినత్వమును పాటించకూడదు.

సమతుల్యతను ఎంత వరకు చూడవచ్చును? ఈ విషయమును గూర్చి హ్రజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకరి ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఈ విధముగా తెల్పిరి: " ఒక అహ్మదియ్య వ్యక్తి తన కుమార్తె వివాహం సమతుల్యము లేని మరో అహ్మదియ్య కుటుంబములో చేయుటకు నిశ్చయించుకొనెను, వాస్తవానికి తమకు అనుకూలమైన సంబంధాలు ఎన్నో గలవు. ఈ విషయంలో మీ అభిప్రాయము ఏమిటని ఒక మిత్రుడు ప్రశ్నించెను. అందుకు హ్రజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు సమాధానం ఇచ్చిరి. అనుకూలత లేని చోట వివాహం చేయుటకన్న తమకు అనుకూలమైన సంబంధము ఉన్నప్పుడు అచట వివాహం చేయుటయే ఉత్తమము. కాని ఈ విషయంను అనుసరించుట తప్పని సరి కాదు. ఈ విషయమంలో ప్రతి ఒక్కరు తమ స్థితిగతులను, తమ పిల్లల భవిష్యత్తును ఎంతో చక్కగా అవగాహన చేసుకోందురు. ఒకవేళ సమతుల్యములో తమకు అనుగుణంగా సంబంధము లభించనిచో అసమతుల్యములో వివాహం చేయుటలో ఎలాంటి తప్పిదము లేదు. ఒక వ్యక్తిని తప్పకుండా నీవు ఈ కుటుంబములోనే మీ పిల్లల వివాహం చేయాలని ఒత్తిడి చేయడం సరికాదు."

( అల్ బదర్ తేది ఏప్రిల్ 11, 1907, పుట 7, సంచిక 15, సంపుటి 6)

పూర్తిగా తమ వంశములపై కొందరికి చాలా గర్వము యుండును. అటువంటి ఒక వ్యక్తికి హ్రజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజి మంచి గుణపాఠం నేర్పిరి. హ్రజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజి వద్దకు ఒక వ్యక్తి వచ్చి నేను సయ్యద్‌ను. నా కుమార్తె వివాహము జరగుచున్నందున మీరు నాకు సహాయము చేయగలరని విన్నవించెను. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ కుమార్తె ఫాతిమాకు ఇచ్చిన వరకట్న సామాగ్రి మొత్తం నేను మీ కుమార్తె వివాహానికి ఇచ్చుటకు సిద్ధమేనని వారు సమాధానం ఇచ్చిరి. ఇది విని మీరు నా పరువు తీస్తారా? అని అతడనెను. నీ పరువు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే గొప్పదా? నీ గౌరవం సయ్యద్‌లోనే గలదు. ఆ వరకట్న సామాగ్రి ఇచ్చినప్పుడు హ్రజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు కలగని అవమానం నీకు ఎందుకు కలుగును? ( తఫ్సీరే కబీర్, తఫ్సీర్ సూరతు ష్షోహ్రా, సంపుటి 7, పుట 20) ఒకవైపు నీవు సయ్యద్‌నని ప్రకటించు కొనుచున్నావు, మరో వైపు అవమానం ఎందుకు కల్గునని హ్రజ్రత్ ఖలీఫ అవ్వల్ అడిగిరి.

నీ వరకట్న సామాగ్రి తక్కువున్నదని కూడ కొన్ని సార్లు అమ్మాయిని ఎగతాళి చేస్తారు. అమ్మాయిలను మానసికంగా వేధించేవారికి కూడ ఇందులో గుణపాఠము గలదు. ఇదే విధముగా అమ్మాయి తరపు వారు కూడ స్తోమత ప్రకారము వరకట్నమివ్వవలెను. సామర్థ్యము మేరకే ఇవ్వవలెను. తమపై భారము వేసుకోకూడదు.

బంధుత్వము కోరదలచిన అమ్మాయిని ఇస్తిఖారహ్ కంటే ముందే చూడవలెను. దీని గురించి హ్రజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించిన ఆంహ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము గలదు. నేను రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద యుంటిని. వారి వద్దకు ఒక వ్యక్తి వచ్చి ఇట్లు తెలిపెను. నేను అన్సార్‌లోని ఒకమ్మాయికి వివాహ సందేశము పంపాను. నీవు ఆ అమ్మాయిని చూచినావా ? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. లేదని అతడనెను. అన్సార్ కనులలో తెలియని ఒక మహిమ యుండును. కనుక నీవు ముందుగా ఆమెను చూడమని అనిరి.

(సహీ ముస్లిం కితాబు నిఖ్హా, బాబ్ నిజబ్ మన్ అరాద నిఖాహ్ ఇమ్రాఅతి.....)

అమ్మాయిని చూచుటలో అభ్యంతరమేమి లేదు. కాని కొందరు అబ్బాయిల కుటుంబీకులు తమ కుమారునితో కలిసి సంబంధము చూచుటకు పోతారు. అక్కడికి చేరుకొని చిత్ర విచిత్ర మాటలు మాట్లాడుతారు. అమ్మాయి చిత్రమును ముందుగానే చూసినను, వివరములు అడిగి తెలుసుకున్నను సమయానుకూలంగా సమాధానమివ్వరు. వేచి ఉంచుతారు. ప్రాపంచికంగా మరో మంచి సంబంధము లభించినచో మొదటి సంబంధమును తిరస్కరిస్తారు. ఇది మంచి పద్ధతి కాదు.

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ



అహ్మదియ్య యువతులు అధికముగా వారి తల్లిదండ్రుల అభిప్రాయాలను గౌరవిస్తారు. వారు నిర్ణయించిన చోటనే వివాహం చేసుకుంటారు. కాని కొందరు అబ్బాయి తరుపు వారు వస్తారు, సమాధానం చెప్పకుండా నిశబ్దంగా ఉంటారు, ముందుగానే అమ్మాయి ఫోటోను చూస్తారు, వివరములు తెలుసుకుంటారు. ఎత్తును గూర్చి, రంగును గూర్చి, ఇతర విషయాలను గూర్చి పూర్తిగా తెలుసుకుంటారు. అయినా కూడా ఏదో ఒక సాకు చూపుతూ అమ్మాయిల మనో భావాలను దెబ్బతీస్తారు. అలా చేయకూడదు.

వివాహ ఉద్దేశమును గూర్చి ధర్మము మనకిట్లు తెలిపెను. దీనిని ఆచరించినచో అమ్మాయిల మనోభావాలు గాయపడవు. అబ్బాయిల తరపున కూడ గర్వము లేదా మనోభావాలతో ఆటలాడుకునే సంఘటనలు సంభవించవు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వివాహ ఉద్దేశమునిట్లు తెలిపిరి.

"పవిత్ర ఖుర్ఆన్ మనకిట్లు తెలిపినది. పవిత్రముగా యుండు ఉద్దేశముతో వివాహమాడుము. వివాహమైన తరువాత పుణ్య సంతానము కొరకు దుఆ చేయగలరు. అతడు తన పవిత్ర శాసనములో ఇట్లు తెలిపెను.

مُحۡصِنِیۡنَ غَیۡرَ مُسٰفِحِیۡنَ (అన్నిసా :25) అనగా మీరు దైవ భీతి, పవిత్రత గల కోటలో ప్రవేశించు ఉద్దేశముతో మీరు నికాహ్ చేసుకోవలెను. వివాహము చేసుకొనని వ్యక్తి ఆధ్యాత్మిక ఆపదలలోనే కాక శారీరక ఆపదలలో కూడ చిక్కుకొనను భావము గలదు. వివాహముతో మూడు లాభములు గలవని పవిత్ర ఖుర్ఆన్‌తో తెలుస్తున్నది. ఇందుకే వివాహము చేసుకోవలెను. ఒకటి పవిత్రత, రెండవది ఆరోగ్య సంరక్షణ, మూడవది సంతానము."

(ఆర్య ధర్మ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 10, పుట 22)

ఈ విషయములను దృష్టియందుంచుకొన్నచో వివాహ సంబంధముల సమయమున సమస్యలు ఎదురు కావు. ప్రాపంచికమును చూసే బదులు ధర్మమును చూడవలెను. అనంతరం ఈ విషయములను దృష్టియందుంచుకొని వివాహము చేసుకోవలెను.

కొన్ని గృహాలలో అల్లరులు, గొడవలు, తగువులాటలు ఎందుకు జరుగుననగా, అమ్మాయి వివాహం జరిగిన తరువాత అత్తవారింటికి వెళ్ళినప్పుడు భర్తకు స్వంత గృహము ఉండదు. అతడు తన తల్లిదండ్రుల తో ఉంటాడు. ఇలాంటి సమస్యలలో కొన్ని తప్పనిసరి పరిస్థితులు కొందరికి ఎదురవుతుంటాయి. కొంత మందికి సొంత గృహములు కొనుగోలు చేయు అర్థిక స్థోమత ఉండకపోవచ్చును. కొంత మంది విద్యను అభ్యసిస్తూ ఉండవచ్చును. కావున భార్యకు కూడ తన భర్త పరిస్థితులు తెలిసి ఉండాలి, తక్కువ సంపాధన వలన లేక ఇతర కారణాల వలన వేరుగా గృహము కొనుగోలు చేయుట కష్టతరము కావచ్చును. అలాంటప్పుడు మహిళలు వారి అత్తమామల గృహములో కొంత కాలం ఉండవచ్చును. కాని కొందరు భార్యలు లేదా మహిళల తల్లిదండ్రులు ఇంత చిన్న విషయానికే విడాకులు తీసుకుంటారు. వివాహం చేసుకుంటారు, విడాకులు తీసుకుంటారు. ఇది తప్పుడు విధానం. ఒకవేళ అత్తమామలతో కలసి ఉండలేనిచో ముందుగానే చెప్పండి, అబ్బాయి పరిస్థితులు మేరుగు పడేవరకు వేచి ఉండి. ఆలస్యముగా వివాహం చేసుకొండి.

కాని కొందరు యువకులు వారి బాధ్యత రహితము వలన, తల్లిదండ్రుల ఒత్తిడి వలన తల్లిదండ్రులతోనే ఉంటారు. వారు వేరుగా ఉండుటకు గృహమును కొనుగోలు చేయు స్థోమత కూడ వారికి ఉంటుంది లేదా అద్దేకు ఉండే స్థోమతైన ఉంటుంది. కాని వారు తలిదండ్రులు వృద్ధులు కావున వారి వద్దనే ఉంటున్నామని సాకును చూపుతూ ఉంటారు. వాస్తవానికి ఇతర సోదర, సోదరీమణులు కూడ తల్లిదండ్రులతో ఉంటారు. ఒకవేళ ఇతర సోదర సోదరీమణులు ఎవరు లేకున్ననువారి తల్లిదండ్రుల ఆరోగ్యము క్షేమముగానే యుండును. ఇందులో కేవలం అబ్బాయి తల్లిదండ్రుల పట్టు ఉంటుంది. ఇస్లాం ఈ విషయమును గూర్చి ఏమి అంటుంది?. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు తెలుపెను:

لَيْسَ عَلَى الْأَعْمَىٰ حَرَجٌ وَلَا عَلَى الْأَعْرَجِ حَرَجٌ وَلَا عَلَى الْمَرِيضِ حَرَجٌ وَلَا عَلَىٰ
أَنفُسِكُمْ أَن تَأْكُلُوا مِن بُيُوتِكُمْ أَوْ بُيُوتِ آبَائِكُمْ أَوْ بُيُوتِ أُمَّهَاتِكُمْ

(అన్నూర్:62) అనగా అందునికి తప్పు లేదు. వికలాంగునికి తప్పు లేదు, రోగికి గాని, మీరు మీ గృహముల నుండి గాని, తమ తండ్రి తాతల గృహములలో గాని, మీ తల్లుల గృమములలో గాని భోజనము చేసినచో మీకు తప్పు లేదు. ఇది చాలా పెద్ద సూక్తి. కాని ఈ భాగము వరకే వివరిస్తూ

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (ర) ఎంతో అందమైన విధముగా బోధించిరి: "భారతదేశములో అనేక గృహాలలో ఎక్కువగా అత్త కోడళ్ళ మధ్యన తగువులాట జరుగునని ఫిర్యాదులు అందుతుంటాయి. పవిత్ర ఖుర్ఆన్ ప్రకారం నడుచుకున్నచో ఈ లాంటి పిర్యాదులు ఉండనే ఉండవు. ఇందులో వేరు వేరు గృహాలను గూర్చి తెలుపడం జరిగినది. తల్లి గృహము వేరు, వివాహం అయిన క్రొత్త జంట గృహము వేరు. (వేరు వేరు గృహాలు ఉన్నప్పుడే భోజనం చేయుటకు వీలు ఉంటుంది.

(హఖాయికుల్ ఫుర్ ఖాన్ సంపుటి3, పుట 233)

ఏదేని తప్పని పరిస్థితులలో తప్ప సాధారణముగా గృహాలు వేరు వేరుగానే యుండాలి. అప్పుడే అత్త కోడళ్ళు, అడ బిడ్డలు, తోడి కోడళ్ళ సమస్యలు దూరం అవుతుంటాయి. అప్పుడే అబ్బాయి మరియు అమ్మాయిలకు బాధ్యతలు కూడ తెలిసి వస్తాయి.

ఇచట నేను మరో విషయంను తెలుప దలచుకున్నాను. కొందరు తల్లిదండ్రులు తమ కుతూరు వివాహం చేయక ముందే అబ్బాయికి స్వంత ఇల్లు ఉన్నదా? లేదా? అని తెలుసుకుంటారు. ఒకవేళ అతనికి స్వంత ఇల్లు లేనిచో అతనికిచ్చి వివాహం చేయరు. ఈ పద్ధతి కూడ చాలా తప్పుడు పద్ధతి. ప్రాపంచిక దృష్టి కాకుండా అమ్మాయి వారు ధార్మికతను చూసుకోవాలి. గృహాలు నెమ్మది నెమ్మదిగా కొనుగోలు చేస్తూనే ఉంటారు. ఒకవేళ కుటుంబ సభ్యులందరు ప్రేమాను రాగాలతో ఉన్నచో.

అదే విధముగా ఆడవారి విషయంలో తొందరపడి నిర్ణయాలు తీసుకోకూడదని, వారి తప్పుడు పద్ధతిని అవలంబించ కూడదని, వారి మాటలకు తప్పుడు అర్థాలు తీసుకోకూడదని కూడ అల్లాహ్ తాలా పురుషులకు తెలియజేయడం జరుగుతుంది. ఈ విషయమునే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెలియజేయుచున్నాడు.

عَاشِرُوهُنَّ بِالْمَعْرُوفِ فَإِن كَرِهْتُمُوهُنَّ فَعَسَىٰ أَن تَكْرَهُوا شَيْئًا وَيَجْعَلَ اللَّهُ فِيهِ خَيْرًا كَثِيرًا

(అన్నిసా:20) వారితో ఉత్తమముగా జీవితమును కొనసాగించుము. ఒకవేళ నీవు వారిని అయిష్ట పడుచున్నచో, నీవు అయిష్టపడే విషయంలోనే అల్లాహ్ తాలా నీకు ఎంతో మేలును కల్గించే లాభమును దాచి ఉంచవచ్చును.

హజ్రత్ ఖలీఫ అవ్వల్ (ర) ఈ విషయమును గూర్చి ఎంత ఉన్నతముగా వివరించారనగా, ఓ ప్రియులారా! మీ భార్యలో ఏ ఒక్క విషయం మీకు నచ్చకున్ననను మీరు వారితో తప్పక ఉత్తమముగా నడుచుకొనుము. మేము వారిలో ప్రత్యేకతను, ఉత్తమత్వమును కల్పించెదము. బహుశా ఒక వస్తువు ఉత్తమమైన వస్తువే అయినను అది మీకు అయిష్టముగా కనిపించవచ్చును.

( ఖుత్బాతే నూర్, పుట 255, ఖుత్బా సెప్టెంబర్ 12, 1907)

కావున భార్యలను వదిలివేయు భర్తలకు, భార్యలతో ఉత్తమముగా ప్రవర్తించని భర్తలకు, మహిళల మనోభావాలను లెక్కచేయని వారికి, వారి మాటలను చెడుగా భావించి, వారితో చెడుగా ప్రవర్తించే వారందరికి ఇందులో గుణపాఠం గలదు. అదేమనగా, మీరు మీ భార్యలతో ఉత్తమముగా


Fazal Homeo Clinic
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

నడుచుకొనుము. మీకు అయిష్టముగా అనిపించే మీ భార్యల మాటల విషయాలలో కూడ తొందరపడి నిర్ణయాలు తీసుకోకూడదు. ఎందుకనగా చూడడానికి తప్పుగా అనిపించే విషయాలలో కూడ మంచి దాగి ఉండవచ్చును. తొందరపడి నిర్ణాయాలు తీసుకోవడంలో, తప్పుగా ఊహించుకోవడం వలన నీవు ఆ ప్రయోజనాలను దూరం చేసుకోవచ్చును.

ఏది ఏమైనప్పటికి మహిళలతో ఉత్తమముగా నడుచుకోగలరని అల్లాహ్ తాలా అనేక సందర్భాలలో తెలియజేయడం జరిగినది. కావున ఈ విషయాన్ని పురుషులు ఎల్లప్పుడు జ్ఞప్తియందుంచుకోవాలి.

మరల పురుషులు రెండవ వివాహం చేసుకోవడంతో, రెండవ వివాహం చేసుకోవాలనే ఆలోచనలతో అనేక సమస్యలు ఉద్భవిస్తాయి. గృహాలలో అల్లరులు, తగువులాటలు కొనసాగుతాయి. ఒకవేళ రెండవ వివాహంనకు ఇస్లాం అనుమతి ఇచ్చినచో అది కేవలం కొన్ని నిబంధనలను, కొన్ని తప్పని పరిస్థితులను దృష్టియందుంచుకొని అనుమతి నిచ్చినదని పురుషులు గుర్తుంచుకోవాలి. పిల్లలు ఉన్నాక, ఆనందముతో జీవితము గడుపుతున్నప్పుడు ఇక్కడి వాతవరణంనకు ప్రభావితులై తమ కోరికలను తీర్చుకొనుటకు రెండవ వివాహం చేసుకోవాలను కోవడం లేదా అక్రమ సంబంధాలను సరిచేసుకోవడం కోసం వివాహాలు చేసుకోవడం తప్పుడు పద్దతి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఈ విషయమును గూర్చి ఎంతో వివరముగా వెల్లడించిరి: దేవుని చట్టంను అతని ఆదేశాలకు భిన్నముగా ఎప్పుడు ఉపయోగించు కోకూడదు. అంతేగాకా వాటి ద్వారా తమ మనోవాంచలు నెరవేరు విధముగా ప్రయోజనంలు పొందుటకు కూడ ప్రయత్నించరాదు. అలా చేయడం పాపమగును. లైంగిక వాంచలు మీపై ఆధిపత్యం చెలాయించకూడదని, అన్ని విషయాలలో కేవలం దైవభీతికే ప్రాధాన్యత నివ్వాలని అల్లాహ్ తాలా పదే పదే తెలుపుచున్నాడు. కేవలం తమ లైంగిక వాంచలు తీర్చుకొనుటకై ధర్మ చట్టమును అధర్మముగా ఉపయోగిస్తూ వివాహములు చేసుకుంటున్నచో, ముసల్మానులు కేవలం వివాహాలు చేసుకోవడం తప్ప మరేమి చేయగలరని ఇతరులకు అభ్యంతరం చేయు అవకాశంను కల్పించినట్లగును. కేవలం వ్యభిచారమే పాపము కాదు. లైంగిక వాంచలు అధికముగా హృదయములో కలగడం కూడ పాపమే అగును. ప్రాపంచిక ప్రయోజనాలను పొందాలనే కోరికలు మానవునిలో చాలా అరుదుగా ఉండవలెను. ఫలితముగా فَلْيَضْحَكُوا قَلِيلًا وَلْيَبْكُوا كَثِيرًا అనగా, తక్కుతగా నవ్వుచూ, అధికముగా రోధించుముకు అనుగుణముగా జీవితం గడిపిన వారు కావలెను. కాని ఏ వ్యక్తికైతే ప్రాపంచిక ప్రయోజనాల ఆలోచనలే అధికముగా యుండునో, రాంత్రిభవళ్ళు భార్యలతోనే గడుపుతూ జీవితం కొనసాగించునో, వారికి రోధించు అవకాశం ఎక్కడి నుండి వచ్చును. ప్రజలలో అనేకులు కేవలం ఒకే ఒక్క లక్ష్యమును సాధించుటకై తమ జీవితమునంతయు ఖర్చు చేయుదురు. ఈ విధముగా దేవుని ఆకాంక్ష నుండి దూరమైపోవుదురు. అల్లాహ్ తాలా కొన్ని విషయాలకు అనుమతి ఇచ్చెను, కాని అనుమతి ఉన్నది కదా అని జీవితమంతయు అందులో గడిపినచో జీవిత పరమార్థం ఎలా లభించును. అల్లాహ్ తాలా తన దాసుల విశిష్టతలను గూర్చి ఈ విధముగా తెలుపెను: يَبِيتُونَ لِرَبِّهِمْ سُجَّدًا وَقِيَامًا (అల్ ఫుర్ఖాన్ : 65) వారు తమ పోషకుని అనుగ్రహం కోసం రాత్రియంతయు సజ్దా మరియు ఖయామ్‌లతోనే గడుపుదురు. కావున రాత్రింభవళ్ళు భార్యలతో జీవితం గడుపేవారు ఏ విధముగా దేవుని ఆకాంక్ష మేరకు జీవితంను గడుపగలరు?. వారు తమ భార్యలను దేవునికి సాటిగా చేసిన వారగుదురు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి 9 మంది బార్యలు. అయిన కూడా వారు రాత్రింభవళు దేవుని ఆస్థానంలోనే గడుపేవారు. దేవుని ఆకాంక్ష ఏమిటనగా, మీపై లైంగిక వాంచలు అధిపత్యం చెలాయించకూడదు. ఒకవేళ దైవభీతిని కాపాడుకోనుటకు వివాహం చేసుకోవడం తప్పనిసరి అయినచో వివాహం చేసుకొనుము. ఎవరైతే తమ లైంగిక వాంచలు తీర్చుకొనుటకు అధిక వివాహములు చేసుకొనునో వారు ఇస్లాం భావం నుండి దూరమైన వారగుదురు. ఉదయించే ప్రతి ఉదయం, కనుమరుగు అయ్యే ప్రతి రాత్రులలో భక్తితో జీవితం కొనసాగించక, తక్కువగా రోధిస్తూ, ఎక్కువగా నవ్వుకున్నచో అది వినాశనంనకు చిహ్నామని గుర్తుంచుకోవలెను.

(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 65-67, ప్రచురణ 1985)

మరల వారు (అ) మహిళలను ఉద్దేశించి ఇట్లు తెల్పిరి: ఒకవేళ పురుషులు అనుమతిగల ఏదేని కారణం వలన రెండో వివాహం చేసుకోదలచినచో మీరు అల్లరి చేయకూడదు. అల్లాహ్ తాలా ఈ దుస్థితి మీకు కల్గించకూడదని దుఆ చేసుకునే హక్కు మీకు గలదు. అదే విధముగా వారు (అ) పురుషులను ఉద్దేశించి ఇట్లనిరి: కేవలం కోరికలు తీర్చుకోవడం కోసమే వివాహం చేసుకోవాలని సంకల్పించకూడదు.

మరల వారు (అ) ఇట్లు తెల్పిరి: నేటి కాలంలో కొన్ని ప్రత్యేక సాంప్రదాయాలకు మహిళలు బానిసలు అయినారు. అందులో ఒకటి మహిళలు బహుభార్యత్వ సంప్రదాయమును చెడుగా భావిస్తుంటారు. ఒక రకముగా చెప్పదలచినచో వారు ఈ ఆదేశంను విశ్వసించరు. దైవ శాసనం అన్ని రకాల స్వస్థతలను తనలో కల్గి యుంటుదనే విషయం వారికి తెలియదు. ఒకవేళ ఇస్లాం బహుభార్యత్వంను అనుమతి ఇవ్వనిచో, కొన్ని అనివార్య కారణాల వలన రెండో వివాహం చేసుకొనుటకు అర్హులైన పురుషుల పరిస్థితి ఏమవుతుంది?. ఉదా॥ ఒకవేళ ఒక మహిళకు పిచ్చి పట్టినచో లేదా ఇతర ధ్యాసలో ఉన్నచో లేదా మరేదైనా శాశ్వత జబ్బు చేసినచో, ఆ పరిస్థితులలో ఆ మహిళపై దయ చూపించవలసి యున్నను వారు వైవాహిక జీవితమునకు అర్హులు కారు. అదే విధముగా అట్టి పరిస్థితులలో పురుషుడు ఏ విధముగా సహనం వహించగలడు. అలాంటి పరిస్థితులలో పురుషునికి రెండవ వివాహం చేసుకొనుటకు అనుమతి ఇవ్వనిచో అతనిపై ఈ చర్య దౌర్జన్యం చేసినట్లు కాదా!. వాస్తవానికి ఈ అంశాలనే దైవం దృష్టియందుంచుకొని పురుషులకు రెండవ వివాహంనకు అనుమతి నిచ్చెను. అదే విధముగా కొన్ని తప్పని పరిస్థితుల వలన మహిళలకు కూడ రెండవ వివాహం చేసుకొనుటకు అవకాశం ఇచ్చెను. అనగా ఒకవేళ పురుషుడు వైవాహిక జీవితంకు అనుకూలంగా లేనిచో అతని నుండి విడాకులు తీసుకొని మరల వివాహం చేసుకొవచ్చును. అల్లాహ్ తాలా శాసనం అన్ని రకాల జబ్బులకు ఔషదం కల్గి యుండును. లేనిచో ఆ శాసనం సంపూర్ణమైనదని చెప్పుకోలేము. కావున కొన్ని పరిస్థితులలో పురుషులు రెండవ వివాహం తప్పక చేసుకోవలసి వస్తుందని గుర్తుంచుకోగలరు. అన్ని సమస్యలకు పరిష్కారం చూపని ధర్మ శాసనం ఏం ప్రయోజనంను చేకూర్చును. ఇంజీల్‌ను పరిశీలించినచో కేవలం వ్యభిచారంలో పట్టుబట్టినప్పుడే విడాకులకు అనుమతి ఇవ్వడం జరిగినది. భార్య, భర్తల మధ్య శత్రుత్వం పెంచే అనేక ఇతర కారణాలను గూర్చి ఏ మాత్రం చర్చించలేదు."

మరల వారు (అ) మహిళల నుద్దేశించి ఇట్లనిరి: ఓ మహిళలారా! మీరు బాధ పడకుము. మీకు లభించిన గ్రంధము ఇంజీల్ వలే మానవ మార్పులను కోరుకోదు. ఆ గ్రంధములో పురుషుల హక్కులను భద్రపరిచినట్లే, మహిళల హక్కులను కూడ భద్రపర్చడమైనది. ఒకవేళ మహిళలు వారి భర్తల బహుభార్యత్వంపై అయిష్టతను కల్గి యున్నచో వారు ఖాజి నుండి విడాకులు పొందవచ్చును. వివిధ సందర్భాలలో ఎదురయ్యే సమస్యలన్నింటికి తగిన పరిష్కారం దైవం తన గ్రంధములో చూపనిచో అది అసంపూర్తిగానే మిగులును. కావున ఓ మహిళలారా! మీ భర్తలు రెండవ వివాహం చేసుకొనుటకు నిశ్చయించుకున్నచో మీరు దేవునిని నిందించకుండా మమ్ము ఈ కష్టాల నుండి సమస్యలనుండి కాపాడమని దేవునితో దుఆ చేసుకోగలరు. రెండు వివాహాలు చేసుకొని వారి ఇరువురి మధ్య సమన్యాయమును పాటించని పురుషుడు తప్పక దేవుని శిక్షకు గురిఅవును. కాని మీరు దేవుని శాషనాన్ని ధిక్కరించి దైవాగ్రహంనకు గురి కాకుము. ప్రతి ఒక్కరు వారి కర్మలను గూర్చి ప్రశ్నించబడుదురు. దేవుని దృష్టిలో నీవు పవిత్రురాలిగా మారినచో దేవుడు నీ భర్తను కూడ పవిత్రునిగానే మార్చును. ధర్మ శాషనము అనేక కారణలను దృష్టియందుంచుకొని బహు భార్యత్వమునుకు అనుమతి నిచ్చినది. కాని దైవ తీర్మాణంను పొందుటకు కావలసిన మార్గములు నీ కోసం తెరవబడి యున్నవి. ఒకవేళ ధర్మశాషనపు చట్టం నీకు నష్టం కల్గిసున్నట్లు భావించినచో నీవు దైవ సన్నిదిలో మోకరిల్లి దైవ తీర్మాణంను ఆశించుకొనుము. ఎందుకనగా





EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 06 APR 2017 Issue No. 14

MANAGER
NAWAB AHMAD
Tel : (+91)-1872-224757
Mobile. : (+91) 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

ధర్మశాసన చట్టంపై దైవ తీర్మాణం ఆధిక్యతను కల్గియుండును. అందుకే నిష్ఠాపరతను పాఠించుము. ప్రపంచము పట్ల, దాని అందము పట్ల ఆకర్షితులు ఆకాంక్షను పెంచుకొనకుము."(క్రిస్తియే నూహ్ సంపుటి 19, పుట 80-81)

దైవ తిర్మాణం చట్టం ఏమిటి?. నా భర్త మనస్సు నుండి రెండవ వివాహ ఆలోచనలను తీసివేయుమని దుఆ చేయగలరు, వారి బహు భార్యత్వమునకు అనుమతి ఉన్నను నీవు దైవ సన్నిదిలో ప్రార్ధన చేయుము. నీ ప్రార్థనను అతడు తప్పక ఆలకించును, అంతేగాని నీవు కష్టాలలో చిక్కుకొనకుము, వివాహం చేసుకోనివ్వను అనే ఆలోచనలతో చిక్కులు తెచ్చుకోకుము.

అల్లాహ్ తాలా జమాఅత్‌కు చెందిన స్త్రీ, పురుషులకు వారి వైవహిక జీవిత సమస్యలను జమాఅత్ బోధనలను అనుసరించి పరిష్కరించుకొనుటకు కావలసిన వివేకంను అనుగ్రహించు గాకా!. ప్రపంచ కోరికలపై ధర్మమునకు ప్రాధాన్యతనిచ్చు గాకా!. దైవభీతి, నిష్ఠాపరతను ఎల్లప్పుడు వారు అనుసరించుదురు గాకా!. అదే విధముగా నూతన వివాహ సమస్యలను కూడ అల్లాహ్ తాలా దూరం చేయు గాకా!.అంతేగాకా కేవలం ప్రపంచ ప్రయోజనాల కోసమే కాకుండా, ప్రపంచపరమైన కోరికలను తీర్చుకోవడానికే గాకుండా, ధర్మమునకు ప్రాధాన్యత నిస్తూ, రాభోవు తరాలవారిని ధార్మిక మార్గములో నడిపింప జేయుటకు, పుణ్యాత్ములను జనింపజేయుటకు అహ్మది యువతి, యువకులు వివాహములు చేసుకొను వారగుదురు గాకా!. రాభోవుతరాలు క్షేమముగా ఉంటూ, ఇస్లాం సేవ చేయు భాగ్యమును పొందునుగాకా!, ఈ విధముగా వారు కూడ అల్లాహ్ తాలా అనుగ్రహములకు వారసులగుదురు గాకా!. (ఆమీన్)

నమాజ్‌ల తరువాత నేను కొన్ని జనాజ నమాజ్‌లను చదువించెదను.

మొదటి జనాజ నమాజ్ శ్రీమతి శ్రీ ముహమ్మద్ నమాజ్ మోమిన్ గారిది. వీరు జీవిత సమర్పితులు. తండ్రి శ్రీ ఖుదా భక్ష్ గారు. వీరు ఫిబ్రవరి 15, 2017 న 85 సంవత్సరాల వయస్సులో జర్మనిలో పరమపదించిరి. اِنَّا لِلّٰہِ وَاِنَّاۤ اِلَیۡہِ رَاجِعُوۡنَ వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ మోమిన్ గారి అల్లుడు గారు. వీరి తండ్రి గారు బహుశా 1922 వ సంవత్సరములో స్వయముగా ఖాదియాన్ చేరుకొని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) గారి హస్తములపై బైఅత్ చేసిరి. వీరి తండ్రి గారికి పిల్లలు పుట్టడంతోనే మరణించేవారు. ఈ క్రమమును చూసి అహ్మదియేతరులు నీవు అహ్మదియ్యత్‌ను స్వీకరించావు, అందుకే నీ పిల్లలు ప్రాణాలతో ఉండడం లేదని హేళన చేసేవారు. అందువలన వీరి తండ్రి గారు వీరి జనన సమయంలో నా ఈ కుమారుడు సురక్షితముగా ప్రాణాలతో ఉన్నచో ఇతనిని జమాఅత్ సేవకు అంకితము చేయుదునని అల్లాహ్ తాలాతో వాగ్దానం చేసినాడు. ఫలితముగా అల్లాహుతాలా అనుగ్రహం వలన ఈ బాలుడితో పాటు మరో నలుగురు పిల్లలు కూడ ఆరోగ్యవంతముగానే జన్మించిరి. వారందరు చాలా పెద్ద వయస్సును పొందిరి. వీరి తండ్రి గారు వీరిని మాత్రం బాల్యం నుండే అల్లాహ్ తాలా మార్గంలో అంకితం చేసిరి. వీరు 1959లో జామియా నుండి తన విద్యభ్యాసంను పూర్తి చేసుకొనిరి. ఆ తరువాత వారు జీవితమంతయు ధార్మిక సేవకై తనను తాను అంకితము చేసుకొనిరి. అల్ ఫజల్ రబ్వా, దారుల్ ఖజా, వసియ్యత్ వంటి కార్యలయాలలో చాలా కాలం వరకు సేవలు అందించారు. వీరు 1996లో జర్మనీకి వెళ్ళిరి. అచట కూడ అనేక శాఖలలో అనేక రకాలుగా సేవలందించిరి. ప్రచారం చేయుటలో వీరు చాలా ఆసక్తిని చూపేవారు. నమాజ్‌లు క్రమం తప్పకుండా సల్పేవారు, ఉపవాస దీక్షను కొనసాగించేవారు. సహనం , కృతజ్ఞత వినయ , విధేయతలు వీరి ప్రత్యేకతలు. ఎంతో స్వచ్ఛమైన వ్యక్తిత్వం గలవారు. పవిత్ర ఖుర్‌ఆన్ పట్ల అమితమైన ప్రేమను కల్గి యుండేవారు. విజ్ఞానంను ఇతరులకు పంచిపెట్టేవారు. వీరు వస్సియత్ కూడ చేసినారు. వీరి జ్ఞాపకార్థం వీరి కుమారుడు, కుమార్తె గలరు.

రెండవ జనాజ నమాజ్ ఇంగ్లాండ్‌కు చెందిన శ్రీమతి శ్రీ సయ్యద్ రఫీక్ గారిది. వీరు సుర్బిటన్ జమాఅత్ అధ్యక్షుల వారు. వీరు 61 సంవత్సరాల వయస్సులో దివి ఫిబ్రవరి 28, 2017 న పరమపదించిరి. اِنَّا لِلّٰہِ وَاِنَّاۤ اِلَیۡہِ رَاجِعُوۡنَ. వీరి తండ్రి గారు డాక్టర్ సఫీరొద్దీన్ కమాసి గారు ఘనాలో అహ్మదియ్య సెకండ్రి స్కూల్‌లో మొదటి ప్రిన్సిపల్‌గా సేవలందించిరి. సయ్యద్ రఫీక్ సఫీర్ గారు లండన్‌లో జన్మించిరి. బాల్యం నుండే వీరు జమాఅత్‌కు సేవలందించుచుండిరి. అత్ఫాలుల్ అహ్మదియ్యా, ఖుద్దాముల్ అహ్మదియ్యా శాఖకు ఖాయిద్‌గా, సెక్రటరిగా, మజ్లిస్ అన్సారుల్లా శాఖలో జాతియ్యా స్థాయిలో ఆరోగ్యం విభాగంలో ఖాయిద్‌గా కూడ సేవలందించిరి. మరణం కన్న ముందు వీరు సర్బుటన్ జమాఅత్ అధ్యక్షులుగా కూడా బాధ్యతలను నిర్వర్తించు చుండిరి. ఖిలాఫత్ పట్ల వీరికి ఎనలేని ప్రేమాభిమానాలు గలవు, క్రమం తప్పకుండా నమాజ్‌లు సల్పేవారు, తహజ్జుద్‌ను కూడ సల్పేవారు. అందరితో కలసి మెలసి యుండేవారు, సున్నిత స్వభావం గలవారు. వీరు కూడ వసియ్యత్ చేసినారు. వీరు తమ జ్ఞాపకార్థం వీరి తల్లిని, వీరి అత్తగారిని, భార్యను, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వదిచి వెళ్ళిరి. ఆ రెండు జనాజ నమాజ్‌లు ప్రత్యక్షముగా చదువించెదను.

పై రెండు గాకా మరో రెండు పరోక్ష జనాజ నమాజ్‌లను కూడ చదువించెదను.

అందులో మొదటిది. శ్రీమతి శ్రీ డాక్టర్ మిర్జా లయీక్ అహ్మద్ గారిది. వీరు గౌ॥ సాహెబ్జాదా మిర్జా హఫీజ్ అహ్మద్ గారి కుమారులు మరియు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) గారి మనుమడు. వీరు 68 సంవత్సరాల వయస్సులో హృదయ స్పందన నిలిచిపోవడం వలన ఫిబ్రవరి 28, 2017న పరమ పదించిరి. اِنَّا لِلّٰہِ وَاِنَّاۤ اِلَیۡہِ رَاجِعُوۡنَ. వీరి తల్లి గారు నేటి జీవించే యున్నారు. అల్లాహ్ తాలా వారిని ఈ దు:ఖము నుండి కాపాడును గాకా!. వీరు 12వ తరగతి వరకు రబ్వాలో చదువుకొనిరి. ఈ తరువాత వీరు ముల్తాన్‌లో ఎం.బి.బి.ఎస్ పూర్తి చేసినారు. ఆ తరువాత రబ్వాలోనే ప్రాక్టిస్ ప్రారంభించిరి. పేదవారి పట్ల దయ చూపేవారు. అంతేగాకా వీరు వారంలో ఒకరోజు పేదవారిని పరిక్షించడం కోసమే నిర్ణయించుకునేవారు. వీరి వద్ద పని చేసే సేవకులు కూడ పేదలకు ఉచిత వైద్యం చేసేవారు. వీరి మొదటి వివాహం సయ్యదా ఫాయిజా భేగం గారితో జరుగగా, వీరికి ఇద్దరు కుమారులు, రెండవ వివాహం హజ్రత్ మూడవ ఖలీఫా గారి కుమార్తె అమతుల్ షుకూర్ గారితో జరిగినది. అల్లాహ్ తాలా వీరికి స్వర్గంను ప్రాప్తి చేయు గాకా!. (ఆమీన్)

రెండవ పరోక్ష జనాజ నమాజ్ గౌ॥ అమీనుల్లాహ్ ఖాన్ సాలిక్ గారిది. వీరు అమెరికాలో మిష్నరి ఇంచార్జ్‌గా సేవలందించుచుండిరి. వీరు ఫిబ్రవరి 28, 2017 తేదిన అమెరికాలో పరమపదించిరి. اِنَّا لِلّٰہِ وَاِنَّاۤ اِلَیۡہِ رَاجِعُوۡنَ వీరికి అమెరికా, లైబీరియా, ఇంగ్లాండ్ వంటి దేశాలలో మిష్నరిగా సేవలందించు భాగ్యము లభించినది. వీరు 1936వ సంవత్సరములో అబ్దుల్ మజీద్ ఖాన్ గారి గృహములో జన్మించిరి. బాల్యంలోనే జమాఅత్‌కు సేవ చేయుటకై వీరి తల్లిదండ్రులు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) గారి పిలుపు మేరకు వీరిని జమాఅత్‌కు అంకితం చేసిరి. ఆ తరువాత వీరే స్వయముగా 4వ తరగతిలో ఉండానే అనగా 1945లో మరల జీవిత అంకితమునకు ధరఖాస్తు చేసుకొనిరి. 1949లో 10వ తరగతి పూర్తి జామియాలో చేరిరి. ఆతరువాత 1955లో జామియా నుండి మౌల్విఫాజిల్‌గా ఉత్తీర్ణులైరి. 1957లో 12వ తరగతి పూర్తి చేసిరి. 1958లో షిహిద్ డిగ్రి పూర్తి చేసిరి. 1959 లో బి.ఏ ఉత్తీర్ణులైరి. వీరు ఫిబ్రవరి 29, 1960 నుండి 1963 ఏప్రిల్ వరకు అమెరికాలో ముభల్లిఫ్‌గా సేవలందించిరి. 1966 తరువాత కొంత కాలం తాత్కలికముగా న్యాసపు శాఖలో సేవలందించిరి. 1969 నుండి 71 వరకు లైబిరియాలో సేవలందించిరి. వీరు అమెరికాలో ఉన్నప్పుడు పత్రికల ద్వారా, రేడియే ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేవారు. లైబిరియాలో సేవలందించుచున్న సమయంలో అక్కడి అధ్యక్షుల వారు వీరిని ప్రతి నెల సమావేశంనకు ఆహ్వానించేవారు. వారితో దుఆ చేయించేవారు. ఒకసారి హజ్రత్ ఖలీఫతుల్ మసీస్సాలిస్ రహ్మహుల్లాతాలా లైబిరియాలో పర్యటిస్తున్నప్పుడు ఆ దేశ అధ్యక్షుల వారు హుజూర్ గారికి విందునిచ్చిరి. ఆ విందులో అధ్యక్షులైన టబ్‌మెన్ గారు అమీనుల్లాహ్ ఖాన్ గారిని ఉద్దేశించి వీరు **ఇతడు చాలా శక్తివంతుడు** అని తెలుపగా హుజూర్ గారు **ఇతడు ఏ శక్తి లేకున్నను చాలా శక్తివంతుడే** అని తెల్పిరి. 1970 వరకు వీరు ఇంగ్లాండ్‌లో కూడ సేవలందించిరి. వీరి వివాహం ఇక్బాల్ షా గారి కుమార్తె బుష్రా షా గారితో జరిగినది. ఇక్బాల్ షా గారి తండ్రి డాక్టర్ విలాయత్ షా గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులలో ఒకరు. అమీనుల్లాహ్ ఖాన్ గారికి ఒక కూతురు, ఒక కుమారుడు గలరు. అల్లాహ్ తాలా వీరికి స్వర్గ ప్రాప్తినిచ్చుగాకా!.(ఆమీన్)

★★★

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz